# ముగిసిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు



ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ అధికారులు, సిబ్బంది

వికారాబాద్, అక్టోబర్ 2 : ప్రభుత్వ ఆదేశాల మేరకు పది రోజులుగా నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేసినట్లు వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల తెలిపారు. సోమవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయ సమీపంలోని గాంధీ పార్కులో సఫాయిమిత్ర మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులందరికీ సన్మానం చేశారు. అంతకు ముందు స్వచ్ఛత, పరిసరాల పరిశుభ్రతపై పట్టణ ప్రజలకు అవగాహన కల్పిస్తూ మున్సిపల్ కార్యాలయం నుంచి పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తా వరకు ర్యాలీ తీశారు. ఎన్టీఆర్ చౌరస్తాలో మానవ హారం నిర్వహించి, ప్రతిజ్ఞ చేశారు. గాంధీ పార్కులోని గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇందులో భాగంగా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ హాజరై గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రమేశ్‌కుమార్, కౌన్సిలర్లు శ్రీదేవి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి: జడ్పీటీసీ ప్రమోదినిరెడ్డి



బషీరాబాద్, అక్టోబర్ 2 : మహిళలు అన్ని రంగాల్లో ప్రావీణ్యం కలిగి ఉండటమే కాకుండా ఆర్థికంగా ఎదగాలని ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి తల్లి, వికారాబాద్ జడ్పీటీసీ ప్రమోదినిరెడ్డి అన్నారు. రోహిత్ అన్న చేయూత కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎక్మాయి గ్రామంలో ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోహిత్ అన్న మహిళా చేయూత కార్యక్రమంలో భాగంగా ఉచిత కుట్టుశిక్షణ కేంద్రంతో పాటు పలు రకాల కార్యక్రమాలను చేపడుతున్నామని వీటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ నారాయణ, వైస్ ఎంపీపీ అన్నపూర్ణ, మాజీ సర్పంచ్ జయమ్మ, మహిళలు, గ్రామస్తులు ఉన్నారు.

## అభివృద్ధిలో గ్రామసభలు కీలకం



నవాబుపేట, అక్టోబర్2: అభివృద్ధిలో గ్రామ సభలు కీలకమని పులుమామిడి సర్పంచ్ విమలా రంగారెడ్డి అన్నారు. ఆదివారం వార్డు సభ్యులు, గ్రామస్తులతో కలిసి ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామాభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు. అనంత రం గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అంతకు ముందు గ్రామానికి వచ్చిన వైద్యారోగ్య సిబ్బందితో సర్పంచ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ నరేశ్ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ డిజిటల్ కార్డుల గురించి సర్పంచ్‌తో చర్చించామన్నారు.

## గాంధీ మార్గంతోనే దేశానికి స్వాతంత్ర్యం



దోమ, అక్టోబర్ 2: మహాత్మాగాంధీ శాంతి మార్గం ద్వారానే దేశానికి స్వాతంత్ర్యం తెచ్చారని దోమ మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు రాజిరెడ్డి అన్నారు. సోమవారం గాంధీ జయంతి సందర్భంగా గ్రామ పంచాయితీ దగ్గర ప్రజా ప్రతినిధులు గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. మండల పరిధిలోని అయినాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ మల్లేశ్,ఎంపీటీసీ విజయా ఆంజనేయులుతో కలిసి గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజగోపాలాచారి, రైతు బంధు సమితి కోఆర్డినేటర్ లక్ష్మయ్యముదిరాజ్, ఉప సర్పంచ్ గోపాల్‌గౌడ్, వార్డు సభ్యులు నిరోషా, లక్ష్మణ్, వసంతరావు, పంచాయతీ కార్యదర్శి హరీశ్వర్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



తాండూరు, అక్టోబర్ 2: నియోజకవర్గంలోని 45 మంది లబ్ధిదారులకు రూ.29.14 లక్షల సీఎం సహాయనిధి చెక్కులను సోమవారం ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి అంద జేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఎంతో మంది పేదలకు సీఎం సహాయ నిధి మేలు చేస్తున్నదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్యం అందిస్తున్నప్పటికీ పలు సందర్భాల్లో ప్రైవేట్ చికిత్సలు చేయించుకున్న ప్రజలకు సీఎం సహాయ నిధి ప్రాణదాతగా నిలుస్తుందన్నారు.

## విద్యార్థులకు క్రీడా పోటీలు



కులకచర్ల, అక్టోబర్ 2 : మండల పరిధిలోని ముజాహిద్‌పూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డీటీడబ్ల్యూవో కోటాజీ ఆదేశాల మేరకు గిరిజన వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సత్యమ్మ, జడ్పీటీసీ రాందాస్‌నాయక్, సర్పంచ్ లక్ష్మి, మండల నాయకులు బీఎస్ ఆంజనేయులు, తులసీరాం, వార్డెన్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నా రు.

## పండుగ సాయన్న విగ్రహావిష్కరణ వాల్‌పోస్టర్ విడుదల



నవాబుపేట, అక్టోబర్2: ఈ నెల ఐదో తేదీన చేవెళ్లలో నిర్వహించతలపెట్టిన పండుగ సాయన్న విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముదిరాజ్‌లు పెద్ద సంఖ్యలో రావాలని నవాబుపేట మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు తెలుగు రాఘవేందర్ ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు. మైతాబ్‌ఖాన్‌గూడ గ్రామంలో ఆదివారం విగ్రహావిష్కరణ వాల్ పోస్టర్ విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో దుర్గయ్య, శివరాజ్, శ్రీనివాస్, యాదయ్య, బుచ్చయ్య, అశోక్, వెంటేశ్, యాదయ్య, శంకరయ్య, నవీన్ పాల్గొన్నారు.

## మంత్రి కేటీఆర్ సభను విజయవంతం చేయాలి

మర్పల్లి, అక్టోబర్ 2 : ఈ నెల 5న వికారాబాద్‌లో జరిగే మంత్రి కేటీఆర్ సభను విజయవంతం చేయాలని వైస్ ఎంపీపీ మోహన్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు మధుకర్ అన్నారు. సోమవారం బూచన్‌పల్లిలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూమండలం నుంచి అధిక సంఖ్యలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలన్నారు.

## వెంటిలెటర్‌లో నుంచి వచ్చి చోరీ

**రూ.3.07లక్షలు నగదు, 6.3 తులాల బంగారం మాయం**



రెండు బీరువాల తలుపులు విరగ్గొట్టి లాకర్లు తెరిచి ఉన్న దృశ్యం

పరిగి, అక్టోబర్ 2: వెంటిలెటర్ ద్వారా ఇంట్లోకి దొంగలు చొరబడి రూ. 3.07లక్షలు నగదు, 6.3తులాల బంగారం నగలు ఎత్తుకెళ్లిన సంఘటన పరిగిలో చోటు చేసుకుంది. పూడూరు మండలం కంకల్ గ్రామానికి చెందిన చంద్రశేఖర్ దోమ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తుండగా, పరిగిలో నివాసముంటున్నారు. చంద్రశేఖర్ కుటుంబసభ్యులందరూ వేరే గ్రామానికి వెళ్లగా ఆయనకు ఆరోగ్యం సరిగ్గా లేకపోవడంతో ఆదివారం రాత్రి సొంత గ్రామం కంకల్‌కు వెళ్లాడు. సోమవారం ఉదయం వచ్చి చూడగా ఇంటి తాళం విర గ్గొట్టబడి, ఇంట్లో లైట్లు వేసి ఉన్నాయి. ఇంట్లోకి వెళ్లి చూడగా కప్‌బోర్డ్ లాకర్లు విరిగొట్టి ఉన్నాయి. అలాగే రెండు బీరువాల తలుపులు తెరిచి ఉం డడంతోపాటు దుస్తులన్నీ చిందరవందరగా వేసి ఉన్నాయి. దీంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఇటీవలే చిట్టీ ఎత్తగా వచ్చిన రూ. 3,07,400 నగదు, 6.3 తులాల బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యా యని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. ఇంటి తాళం పగలగొట్టినా లోపలకు వెళ్లడానికి రాకపోవడంతో వెంటిలెటర్ ద్వారా చొరబడ్డట్లు అనుమానిస్తున్నారు. ఈ మేరకు క్లూస్‌టీం బృందం పరిశీలించి ఆనవాళ్లు సేకరించారు. డాగ్‌స్కాడ్ సైతం పరిశీలించింది.

## బాధిత వృద్ధ తల్లిదండ్రులకు న్యాయ సాయం



సమావేశంలో మాట్లాడుతున్న న్యాయవాది వెంకటేశ్

పరిగి, అక్టోబర్ 2: బాధిత వృద్ధ తల్లిదండ్రులకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఉచిత న్యాయ సహాయం అందిస్తుందని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ న్యాయవాది వెంకటేశ్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ న్యాయవాది రాము తెలిపారు. సోమవారం పరిగిలో జన్ సాహస్ సంస్థ, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ వికారాబాద్ ఆధ్వర్యంలో వయో వృద్ధులకు సీనియర్ సిటీజన్ చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవసరమైన వారికి ఉచితంగా న్యాయ సలహాలు, ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాగేశ్వర్, జన్ సాహస్ సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ ప్రకాశ్, చెన్నారెడ్డి, శివలింగం, కృష్ణ, మాణిక్యప్రభు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పల్లెనా బీఆర్ఎస్ సన్నాహక సమావేశాలు



కెరెల్లిలో కార్యకర్తలతో సమావేశమైన పార్టీ మండల నాయకులు

ధారూరు, అక్టోబర్ 2: ఈ నెల ఐదున మంత్రి కేటీఆర్ వికారాబాద్ పర్యటన సందర్భంగా ఎమ్మెల్యే ఆనంద్ ఆదేశానుసారం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో పార్టీ కార్యకర్తలతో సన్నాహక సమావేశాలు నిర్వహించినట్లు పార్టీ మండల అధ్యక్షుడు రాజానాయక్ తెలిపారు. సోమ వారం మండల పరిధిలోని కెరెల్లి, ఎబ్బనూరు, అల్లీపూర్, హరి దాస్‌పల్లి, చింతకుంట, అవుసుపల్లి, కుక్కింద, కొండాపూర్‌కలాన్, ధర్మా పూర్, నర్సాపూర్, గడ్డమీది గంగారం,నాగసముందర్, రుద్రారం, గట్టేపల్లి గ్రామాల్లో సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో పార్టీ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శులు కావలి అంజయ్య, రాజుగుప్తా, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, జైపాల్ రెడ్డి, అంజయ్య, నాయకులు రాములు, సంతోష్‌కుమార్, వెంకట య్య, అమర్‌నాథ్, అనంతయ్య, అనిల్‌కుమార్, చంద్రయ్య, చందు, బిచ్చిరెడ్డి, స్వప్నామల్లేశం, బిచ్చప్ప, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.